# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 18 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 335 | పేజీలు 06 | వెల : 6/-

## ఆరునెలలైనా.. ఉద్యోగాలేవి?

- ఒకటో తేదీన జీతాలిస్తే.. నిరసనలెందుకు?
- వారికి లీగల్ నోటీసులు పంపిస్తా
- మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మొదటి సంతకంతోనే పింఛను మొత్తాన్ని రూ.4వేలకు పెంచారని.. తెలంగాణలో ఆరు నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు పింఛను ఎప్పుడు పెంచుతారా అని ఎదురు చూస్తున్నారని చెప్పారు. ప్రజాపాలన పేరిట ప్రజల నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకుని.. వాటిని ఇంతవరకు పరిష్కరించలేదని, పేదల పట్ల ఇంత వివక్ష ఎందుకని నిలదీశారు. కాంగ్రెస్ హామీ ప్రకారం దివ్యాంగులకు రూ.6వేలు, ఇతరులకు రూ.4వేల పింఛను తక్షణం అందజేయాలని డిమాండ్ చేశారు. పింఛను మొత్తం పెరగకపోగా, రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన పింఛను రాలేదని వృద్ధులు ఆవేదన చెందుతున్నారన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అధికారం చేపట్టగానే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆరు నెలలయినా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయకుండా నిరుద్యోగ, యువతీ యువకులను మోసం చేసిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. 11 వేల పోస్టులే ప్రకటించారని, హామీ ప్రకారం 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, ఇతర ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.గ్రూప్ 1 ప్రిలిమ్స్‌లో



పాసయిన అభ్యర్థులను ఒక పోస్టుకు 50మంది చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేస్తున్నారని.. దీనిని ఒక పోస్టుకు వందమంది చొప్పున పెంచాలని, తద్వారా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 1:100 విధానం అమలు చేస్తామని ప్రస్తుత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో అసెంబ్లీ సాక్షిగా చెప్పారని హరీశ్ గుర్తు చేశారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య కనీసం రెండు నెలల వ్యవధి ఉండాలని అభ్యర్థులు కోరుతున్నారని, నిరుద్యోగ యువతీ యువకులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు.

### ఒకటో తేదీన జీతాలిస్తే.. నిరసనలెందుకు?

ప్రతీ నెల ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలిస్తున్నామని మంత్రులు చెబుతున్నారని, అలా జీతాలిస్తే..

మిగతా 5లో..

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే, ఇచ్చేదీ కాంగ్రెస్సే



### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందనీ, రాబోవు రోజుల్లోనూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇండ్ల స్థలాలు ఇచ్చేది కూడా మా ప్రభుత్వమేనని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ సీఎంను కలిసి పలు సమస్యలపై వినతపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యల సమస్యలను పరిష్కరించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ందనీ, ప్రస్తుతం ఉన్న ప్రజాప్రభుత్వం ప్రజాపాలన అని రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి సంక్షేమంలో ముందడుగు వేస్తోందని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ఖమ్మంతో పాటు పలు జిల్లాల్లో గత ప్రభు త్వం కేవలం మాటలు చెప్పి జర్నలిస్టులను మోసం చేసిందని భట్టి విక్రమార్క విమర్శిం చారు. మాది మాటల ప్రభుత్వం కాదనీ, జర్నలిస్టులకు అండగా నిలుస్తామని అన్నారు.

### డిమాండ్లపై వినతి పత్రం అందజేత..

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా గత ముగ్గురు ముఖ్యమంత్రుల సాక్షిగా నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా జర్నలిస్టులకి వెంటనే ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ఆదేశాలు ఇప్పటం జరిగిందని వినతిపత్రం పేర్కొన్నారు. ఈ మేరకు 26.05. 2023న జి.ఓ నెం. 147 ప్రకారం 23 ఏకరాల రెండు కుంటల భూమి. జర్నలిస్టులకు కేటాయిస్తూ జి.ఓ జారీ చేశారు. ఇందులో 8 ఎకరాల రెండు కుంటల భూమికి అధిక రేట్లు ఉన్నందున ప్రత్యామ్నాయ భూమిని కేటాయించాలి. జర్నలిస్టులందరికి 23 ఏకరాల ఇండ్ల స్థలాలుగా ఎకరాల భూమి ఇండ్ల స్థలాలుగా పంపిణి చేయాలి. 14 ఏకరాలు మాత్రమే కేటాయిస్తాము. మిగిలిన భూమిని తరువాత ఇస్తాం అని జర్నలిస్టులను మోసగించే పనిని అధికారులు చేస్తున్నారు. ఈ విధానాన్ని విరమించు కోవాలని అధికారులని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2024 వరకు ఉన్న అర్హులు అయిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలాని కోరుతున్నాము. అక్రిడిటేషన్ గడువు ఈ నెల చివరితో ముగుస్తున్నందున, కార్డులను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. లేదా కోత్త కార్డులు ఇవ్వాలి. జర్నలిస్టుల బస్ పాసులను రెనువల్ చేయాలి. హెల్త్ కార్డులను పునరిద్దరించాలనీ, రైల్వే పాసులు పునరుద్దరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డు ఉన్న ప్రతీ జర్నలిస్టుకు రాష్ట్ర వ్యాప్తంగా బస్ పాస్లో 1/3 రాయితిని వర్తివంచేయాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, డిప్యూటీ సెక్రెటరీ మందటి వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి విజేత, వనం నాగయ్య, మందుల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు

మిగతా 5లో..

## వయనాడ్‌లో ప్రియాంక గాంధీ పోటీ



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ సీటును అట్టిపెట్టుకుని, కేరళలోని వయనాడ్ సీటును ఖాళీ చేస్తారని, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా వయనాడ్ నుంచి పోటీ చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారం ప్రకటించారు. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తన నివాసలో చర్చించిన తరువాత ఖర్గే విలేకరులతో మాట్లాడారు. 'రాహుల్ గాంధీ రెండు లోక్‌సభ సీట్లనుంచి గెలిచారు. కాని చట్టం ప్రకారం, ఆయన ఒక సీటు ఖాళీ చేయవలసి ఉంటుంది. రాహుల్ గాంధీ రాయబరేలి అట్టిపెట్టుకుంటారు. ప్రియాంక వయనాడ్ నుంచి పోటీ చేయాలని మేము నిశ్చయించాం' అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలియజేశారు. ఖర్గే నివాసంలో చర్చల్లో పాల్గొన్నవారిలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు కెసి వేణుగోపాల్, ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉన్నారు. ఈ నిర్ణయం అనంతరం రాహుల్ మాట్లాడుతూ, తనకు రాయబరేలి, వయనాడ్ రెండింటితో భావోద్వేగభరిత అనుబంధం ఉన్నందున ఇది తనకు సంక్లిష్టమైన నిర్ణయం అని చెప్పారు. 'వయనాడ్ నుంచి ఎంపిగా గడచిన ఐదు సంవత్సరాలు అత్యద్భుతమైన, ఆనందించదగిన అనుభవం.

వయనాడ్ ప్రజలు చాలా సంక్లిష్ట సమయంలో నాకు మద్దతు, పోటీ చేసే శక్తి ఇచ్చారు. నేను దానిని ఎన్నటికీ మరవను. వయనాడ్‌ను సందర్శిస్తూనే ఉంటాను. వయనాడ్‌కు చేసిన వాగ్దానాలను నెరవేరుస్తాం' అని ఆయన తెలిపారు. 'రాయబరేలి, వయనాడ్ రెండింటికీ 'ఇద్దరు ఎంపిలు ఉంటారు' అని రాహుల్ చెప్పారు. 'నాకు రాయబరేలితో పాత సంబంధం ఉంది. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది తేలికైన నిర్ణయం కాదు. ఎందుకంటే రెండింటి (వయనాడ్, రాయబరేలి) పట్ల ఆప్యాయత ఉంది' అని రాహుల్ చెప్పారు. రాహుల్ గాంధీ వయనాడ్, రాయబరేలి లోక్‌సభ నియోజకవర్గాల నుంచి గెలిచారు. లోక్‌సభ ఫలితాలు ప్రకటించిన 14 రోజుల లోగా ఆయన ఆ రెండింటిలో ఒక సీటు ఖాళీ చేయవలసి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4న వెలువడ్డాయి. 'రాహుల్ లేని లోటును వయనాడ్ ప్రజలకు కనిపించకుండా నేను చేస్తాను' అని ప్రియాంక గాంధీ చెప్పారు. పోటీ గురించి తాను 'ఏమీ భయపడడంలేదు' అని, వయనాడ్‌కు తన 'అత్యుత్తమ సేవలు' అందిస్తానని ప్రియాంక చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లో గాంధీ కుటుంబానికి మరొక కంచుకోట అయిన అమేథీ ఇప్పటికే కాంగ్రెస్ హస్తగతమైంది. గాంధీ కుటుంబానికి సుదీర్ఘ కాలంగా అనుయాయిగా ఉన్న కె ఎల్ శర్మ కేంద్ర మాజీ మంత్రి, బిజెపికిచెందిన స్మృతి ఇరానీని ఓడించి అమేథీ సీటు గెలిచారు.

మిగతా 5లో..

## భారీగా ఐపిఎస్‌ల బదిలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

తెలంగాణలో భారీగా ఐపిఎస్‌లు బదిలీ అయ్యారు. 28 మది ఐపిఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. జగిత్యాల ఎస్‌పిగా అశోక్ కుమార్, సూర్యాపేట ఎస్‌పిగా సన్‌ప్రీత్‌సింగ్, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా రాహుల్ హెగ్డే, జోగులాంబ గద్వాల ఎస్‌పిగా టి.శ్రీనివాసరావు, ఎసిబి జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సిఐడి ఎస్‌పిగా విశ్వజిత్ కంపాటి నియమితులయ్యారు. ఎల్ హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపిగా ఉన్న ఎల్.సుబ్బారాయుడిని డిజిపి ఆఫీసులో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. కొమురంబీమ్ ఆసిఫాబాద్ ఎస్‌పిగా డి.వి.శ్రీనివాసరావు, బాలానగర్ డిసిపిగా కె.సురేష్ కుమార్ నియమితులయ్యారు. మహబూబ్‌నగర్ ఎస్‌పిగా జానకి ధరావత్ నియమితులయ్యారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్‌పిగా హర్షవర్ధన్ నియమితులయ్యారు. శంషాబాద్ డిసిపిగా బి.రాజేష్ నియమితులయ్యారు. వికారాబాద్ ఎస్‌పిగా కె.నారాయణరెడ్డి నియమితులయ్యారు. మేడ్చల్ జోన్ డిసిపిగా ఎన్.కోటిరెడ్డి నియమితులయ్యారు. ఆదిలాబాద్ టిజిఎస్‌పి కమాండెంట్ సెకండ్ బెటాలియన్‌గా నికితా పంత్ నియమితులయ్యారు. పిజెపిసి ఛటర్జీని డిజిపి ఆఫీసులో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. నల్గొండ ఎస్‌పిగా శరత్ చంద్ర పవార్ నియమితులయ్యారు. సికింద్రాబాద్ రైల్వేస్ ఎస్‌పిగా జి.చందనాదీప్తి నియమితులయ్యారు.

మిగతా 5లో..

## త్వరలోనే జాబ్ క్యాలెండర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బిఆర్ఎస్ ఎం ఎల్ఎ హరీశ్‌రావు చంద్రబాబును ఉదాహరణ గా తీసుకోవడం చూస్తే ఆయన పరిస్థితి ఏమి టో అర్థమవుతుందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తాము తెలంగాణ ప్రజలు ఆలోచనలను అమలు చేస్తాం కానీ, ఎపి ఆలోచనలు కా దన్నారు. తాము చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. మీరు వదిలిన అస్తవ్యస్థ ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్ ఇచ్చారు. పింఛన్ల పెంపులో సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమ వారం ఆయన విలేకరులతో



మాట్లాడుతూ 12 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షను మేమే నిర్వహించామని మంత్రి చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని ఆయన చె ప్పా రు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హ రీష్‌కు లేదన్నారు. వాళ్ల హయాంలోనే ఆశా వ ర్క ర్స్‌ను గుర్రాలతో తొక్కించారని శ్రీధర్‌బాబు విమర్శించారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఎలక్షన్ కోడ్ వచ్చిందని, మొన్ననే ముగిసిందని, కోడ్ ముగియడంతో ఇచ్చిన హామీల అమలు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని ఆయన స్పష్టం చేశారు. పెద్దపల్లి ఘటనపై విచారణ జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మైనర్ బాలికపై అత్యాచారం జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు. శాంతి భద్రత విషయంలో తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని ఆయన తేల్చిచెప్పారు. మతఘర్షణల విషయంలో సీరియగా ఉన్నామని మెదక్ అల్లర్ల ఘటన వెనక ఎవరి హస్తం ఉన్న ఉక్కు పాదంతో అణచివేస్తామని ఆయన స్పష్టం చేశారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
18-06-2023
2

# మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

## కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



విదేశీ పర్యటన పూర్తిచేసుకోని వచ్చిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ శాసన సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డిని హైదరాబాద్ లో తన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన విభాగం ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్. ఆయన వెంట జాకోర సొసైటీ చైర్మన్ బర్దావల్ దశరథ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందా దత్తు ,చిన్న, బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు, ఉన్నారు.

# ప్రభుత్వ సలహాదారునికి బక్రీద్ శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి బక్రీద్ సందర్భంగా పుష్పగుచ్చమిచ్చి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టెంట్ హౌస్ స్వామి, నాయకులు వడ్ల శ్రీనివాస్, నట్టలింగం, మంగలి నరసింహులు మంగలి బాబు పాల్గొన్నారు

# షబ్బీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపిన బస్వాపూర్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని బిక్కనూరు మండలంలో ని బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధ రాములు, పార్టీ సీనియర్ నాయకులు ఎల్లం, జీవన్, బాబు, సోహే ల్ తదితరులు ఉన్నారు.

# కార్మిక సంఘాల సమాఖ్య జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో ఈనెల 23న నిర్వహించే ఇఫ్టూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం బోధన్ పట్టణంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) కార్యాలయంలో జనరల్ కౌన్సిల్ కార్యక్రమానికి సంబంధించి గోడ ప్రతులను ఇఫ్టూ నాయకులతో కలిసి వరదయ్య ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు.పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేశాయని ఆరోపించారు. కార్పొరేటికరణ, ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని ఇఫ్టూ పిలుపునిస్తుందన్నారు. మున్సిపాలిటీ, టైల్స్, బీడీ,మోటార్,హమాలీ,భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధనకై పోరాడాలని అన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలైన సింగరేణి, ఆర్టిసి, జెన్ కో, రైల్వే, విద్యుత్, బ్యాంకింగ్, విమాన యానం,రక్షణ విభాగం ఎల్ ఐసి,వంటి తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా మోడీ ప్రభుత్వం అప్పచెబుతున్నదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు,బోధన్ ఏరియా కార్యదర్శి సురేష్,గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గంగాధర్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్,సాయాగౌడ్ పాల్గోన్నారు.

# అర్ధరాత్రి ఫోన్ చేయగానే స్పందించి ఇంటి వరకు వెళ్లి సమస్య పరిష్కరించిన రుద్రూర్ పోలీసులు

## రుద్రూర్ పోలీసుల పనితీరు బేస్...

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

సార్ నమస్కారమండి,నేను లోకల్ గా లేను. మా ఇంట్లో చిన్న సమస్య వచ్చింది సార్, స్పందించగలరు అని ఫోన్ అర్ధరాత్రి చెయ్యగానే కానిస్టేబుల్ గణపతి లేపారు,ఆ సమయంలో గణపతి విధి నిర్వహణలో వేరే చోట ఉండడంతో వెంటనే నరేష్ సార్ నంబర్ ఇచ్చారు, ఫోన్ నెంబర్ తీసుకుని నరేష్ సార్కు ఫోన్ చేయగానే, సార్ నమస్కారం,చెప్పండి ఎవరు ఏమిటి మీ సమస్య, సార్ మాకు సమస్య వచ్చింది సార్, సరే ఇప్పుడే సమస్య పరిష్కరిస్తామంటూ అర్ధరాత్రి కారు చీకట్లో,వర్షంలో వర్షాన్ని లెక్కచేయకుండా,హుటాహుటిన ఇంటికి వెళ్లారు, రుద్రూర్ మండల కేంద్రంలో వీధిలో వెళ్ళగానే కొంతమంది ఎవరు అనుకొని,ఎందుకు వచ్చారని ప్రశ్నించగా,అవేమీ మనసులో పెట్టకుండా,సమస్య పరిష్కారంలో.మేమెందుకు పోవాలి మాకెందుకు అని వెనకడుగు వేయకుండా,నరేష్ పోలీస్ సార్ చేసిన కృషి అద్భుతమని, ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ,అధైర్య పడకండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తామని,వెనుకడుగు వేసేది లేదన్న చందంలో,అర్ధరాత్రి వర్షంలో సమస్య పరిష్కారంలో నరేష్ సార్,పోలీసులు చేసిన కృషి అద్భుతం ప్రజలు వారి సేవలను హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిభావంతులైన మున్నూరు కాపు విద్యార్థులకు ఘన సన్మానం

## అతిథులుగా హాజరైన మేయర్ నీతూ కిరణ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజాంబాద్ జిల్లా ఆధ్వర్యంలో పదవ తరగతి, నీట్ జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన మున్నూరు కాపు విద్యార్థిని విద్యార్థులకు బంగారు పథకాలతో పాటు ప్రశంసా పత్రంతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు ముందుగా అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి నగర మేయర్ దండు నీతూ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు మున్నూరు కాపు ఎంప్లాయిస్ సంఘం వారు ముందుకు రావడం అభినంద నీయమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.విద్యార్థులు చదువుపై దృష్టి చారించి తమ మేధాశక్తిని పెంచుకొని ఉన్నత శిఖరాలకు ఎద గాలన్నారు.నా వంతుగా సంఘాలకు సేవలందించుకో సహాయ పడేందుకు తోడ్పాటు అందిస్తానన్నారు. గౌరవ విశిష్టి అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత హాజరై మాట్లాడుతూ తొలిసారి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపుల ఐక్యతను చాటేందుకు ఉద్యోగుల సంఘం వారు విద్యార్థులకు పురస్కారాలను అందజేయడం నిజంగా గొప్పతనం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు నా వంతుగా ముందుకు వచ్చి ఎలాంటి సహాయ సహకారాలంగా అందిస్తానన్నారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య మాట్లాడుతూ మున్నూరు కాపుల గుర్తింపు చేసే విధంగా ప్రతిభా పురస్కారాలు అద్దం పడుతున్నాయన్నారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు సాగాలని ఆశ భావం వ్యక్తం చేశారు.గౌరవ అతిథిగా జిల్లా మున్నూరు కాపు సంఘం కోశాధికారి ధర్మపురి సురేందర్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సంఘం విశిష్ట సేవలను అందించేందుకు తొలి అడుగు వేసిందన్నారు.ఈ కార్యక్రమాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షుడు తోట రాజశేఖర్ మాట్లాడుతూ వివేకానందుడి మాటల్ని గుర్తు చేస్తూ మందలో ఒకరిగా కాకుండా వందలో ఒకరిగా ఉండేటట్టు ఉన్నతంగా ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.మీ తల్లిదండ్రులకు,మీ ఉపాధ్యాయులకు,మీ గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా ఎదగాలన్నారు.అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరు కాపు ఐక్యతను మరోసారి ఏకతాటిపై నడిపించేందుకు ఉద్యోగులందరినీ సమిష్టిపరిచి 33 జిల్లాల్లో ఉద్యోగ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ందరు కూడా కాపుల ప్రగతికి తోడ్పాటు అందించేందుకు ముందుకు రావాలన్నారు. విద్యార్థులు ప్రగతికి సోపానాలు కావున వారిని ఉన్న స్థాయి పదవుల్లో నిలిపేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటియాల వెంకట కిషన్ మాట్లాడుతూ మున్నూరు కాపుల చరిత్ర పరిశీలిస్తే చాలా విశిష్టమైందని అనాదిగా అన్నిట్లోనూ ఆధిపత్యాన్ని చాటుతూ ప్రత్యేక గుర్తింపును పొందాలన్నారు.భవిష్యత్తులోనూ మరింత అన్ని రంగాల్లోనూ ఎదిగేందుకు మా వంతుగా ఉద్యోగ సంఘం నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి అబ్బ పూర్,గౌరవ అధ్యక్షుడు ఆంజనేయులు,ముఖ్య సలహాదారు ఆకుల ప్రసాద్, జిల్లా కోశాధికారి భాసెట్టి సురేష్, సహ అధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజ్,సలహాదారులు లింబాద్రి, చిట్టి నారాయణరెడ్డి,పాల జనార్దన్,ఐటి శంకర్,కే.గంగాధర్,ఉపాధ్యక్షుడు కె. హరిచరణ్, అంకర్ గారి శ్రీనివాస్,తూము లక్ష్మణ్,సంయుక్త కార్యదర్శి సత్య నారాయణ,పరుగే సాయి కుమార్,మహిళ కార్యదర్శులు ఎండల స్వప్న, స్వర్ణలత, ఆకుల పుష్ప కుమారి,స్థానిక శివాజీ నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు బండారి బలరాం జగదీష్,ప్రధాన కార్యదర్శి ఆది శ్రీనివాస్,కోశాధికారి ఐటి శంకర్, శ్రీధర్, డాక్టర్ మయూరి, అర్జున్ శేఖర్,ప్రసాద్ పాల్గొన్నారు.అంతకు ముందు కార్యక్రమంలో అతిథిలచే విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రముతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా 90 మంది విద్యార్థుల విద్యార్థులకు ప్రతిభ అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులు,జిల్లా సంఘం సభ్యులు, పట్టణంలోని 16 సంఘాల అధ్యక్షులు 400 మంది పాల్గొన్నారు.

# రేపు నీట్ పేపర్ లీకేజీ పై స్టూడెంట్ మార్చ్ ను విజయవంతం చేయండి

## విద్యార్థి సంఘాల నాయకుల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఈనెల 19న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న నీట్ పేపర్ లీకేజీలపై స్టూడెంట్ మార్చ్ ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలుగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు.లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నరేందర్, జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు నితిన్ రెడ్డి, ప్రసాద్, అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.


# మాక్లూర్ మండలకేంద్రములో ఘనంగా బక్రీద్ పండగ



టైమ్స్ ఆఫ్ వార్త– మాక్లూర్

మాక్లూర్ మండలంలోని గ్రామాలతోపాటు మాక్లూర్ కేంద్రంలో సోమవారం మైనార్టీ సోదరులు,బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు.బక్రీద్ పండుగను పుర స్కరించుకొని, ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ముస్లిం సోదరులు ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని నమాజు నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు ఆలింగణం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.జిల్లారిషద్ చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు ఈ కార్యక్రమములో పాల్గొని, ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మతపెద్దలు మాట్లాడుతూ,తమ పవిత్ర గ్రంథమైన ఖురాన్ లో,మీకు అత్యంత ప్రీతిపాత్రమైనది నాకు త్యాగంచేయమని ఇబ్రహీం ప్రవక్తను,అల్లా కోరుతాడని,దీనితో అత్యంత ఇష్టమైన తన కుమారుడు ఇస్మాయిల్ ను బలిఇచ్చేందుకు ఇబ్రహీం సిద్ధపడి కత్తితో ఇస్మాయిల్ ను,ఇబ్రహీం నరకగా,అతడికి ఏమి జరగకపోగా అతని స్థానంలో మేక బలిఅయి ఉంటుందన్నారు. దీంతో ఆరోజును బక్రీద్ పండగగా ముస్లిం సోదరులు నిర్వహిస్తామన్నారు.బలిసంస్మణార్థం మేక లేదా గొర్రెను బలి ఇచ్చి ఆ మాంసాన్ని మూడు భాగాలు చేసి,ఒక భాగాన్ని పేదలకు,రెండవ భాగాన్ని స్నేహితులకు బంధువులకు,మూడవ భాగాన్ని తాము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్యాగానికి ప్రతీక ముస్లీంల పవిత్ర పండగ బక్రీద్ పురస్కరించుకొని సోమవారం పట్టణ శివారులోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందోత్సాహాల నడుమ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ శ్రీనివాస్, సీఐ వీరయ్యలు అదనపు బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పోషమైన మహేష్ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 వ తేదీలలో నిర్వహించిన రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు పోషమైన మహేష్ ను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల, ప్రజా సంఘ క్రమశిక్షణ పాటిస్తూ నియమ నిబద్ధతతో పనిచేసేటువంటి కార్యకర్తలకు ఎల్లవేళలా రాష్ట్ర కమిటీ ప్రాతినిధ్యం ఇస్తుందని అన్నారు. ఇదే ఉత్సాహంతో పని చేస్తూ రాష్ట్ర కమిటీ నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ రాష్ట్రస్థాయి నుంచి దేశ స్థాయికి ఎదిగే కార్యకర్తలను మరి ఎంతోమందిని భవిష్యత్తులో తయారు చేసే విధంగా నా ఉద్యమ రూపకల్పన ఉంటుందని తెలియజేశారు. అలాగే ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే ప్రైవేట్, మోనో కార్పొరేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ధనదాహ ఆగడాలను ఎల్లవేళలా ఎండ కొడుతూ విద్యారంగంలో సమూల మార్పు అభివృద్ధి వచ్చేంతవరకు అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్తుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది 2010–2011 బ్యాచ్కు చెందిన మాక్లూర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అందరుకలిసి, మల్లారెడ్డి గెస్ట్ హౌస్లో ఆత్మీయసమ్మేళనం, తమకుటుంబ సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. ఒకరినొకరు కుశలప్రశ్నలు వేసుకొని బాగోగులు తెలుసు కొన్నారు. చిన్న నాటి జ్ఞాపగాలను నెమరు వేసుకొన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించి పాదాబివందనం చేశారు. ఈ సందర్భంగా గురువులు,ఎవరేమి చేస్తున్నానని తెలుసుకొని, మీరు కూడ మీ పిల్లలను, వారి అభిరుచులకు తగ్గట్టు మంచి చదువులు చదివించి, ఉన్నతస్థాయిలో నిలపెట్టాలని దీవించారు. 13 సంవత్సరాల తర్వాత మేమామందరం కలుసుకోవడం, చాల సంతోషంగా యున్నాదని పూర్వ విద్యార్థులు అన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూ సే గాం భూమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

ప్రభుత్వ, కార్పోరేట్ విద్యా సంస్థల్లో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా రిజర్వేషన్ పోరాడు అమలు చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ డిమాండ్ చేశారు . సోమవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద కేంద్రంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు భూమయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను విద్యార్థులకు అందిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఆరోపించారు.



రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం 12000 పాఠశాలను మూసివేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు .ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల పిల్లలే సరైన విద్య అంధక అన్ని రంగాల వెనుకబడిపోతున్నారని, విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను నిరుపేదల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్య విధానం చట్టం విద్యను నిర్వీర్యం చేసేలా ఉందని ఆరోపించారు .ఈ విద్యా హక్కు చట్టం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోనే ఆంధ్రప్రదేశ్ ఢిల్లీ అమలవుతుందని అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని ప్రభుత్వాలు చూడాలన్నారు. ఈనెల 19వ తేదీ హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ నియోజకవర్గం ఇంచార్జ్ వెండి యాదవ రావు మాదిగ బిచ్కుంద మండల సలహాదారులు బాలకృష్ణ జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి, తదితరులు, పాల్గొన్నారు.

## మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన బోర్ల గ్రామ బారాస నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలంలోని బోర్లం లో గ్రామ మైనారిటీ నాయకుడు బి ఆర్ ఎస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్ నివాసనికి వెళ్లి మైనారిటీ సోదరీ సోదరులకు బక్రీద్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన బోర్లం బి ఆర్ ఎస్ నాయకులు.బోర్లం గ్రామంలో ముస్లిం మైనార్టీలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన బాన్స్ వాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ బోర్లం గ్రామ రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వం రెడ్డి, మండల బి ఆర్ ఎస్ కోశాధికారి మన్నె చిన్న సాయిలు, బోర్లం సొసైటీ డైరెక్టర్ మన్నె రమేష్, బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ సాయిలు, మమ్మాయి లక్ష్మణ్, సునుగురు సత్యం, సయ్యద్ మెహరాజ్ ,ఇమ్రాన్, సమీర్, అఫ్రోజ్, షాదుల్ల, తదితరులు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన పలువురు విరాళాలు అందజేశారు. వీరమల్లి వేణు, వీరమల్లి భరత్ కుమారులు చేరొ రూ.11.116 విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధ రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందించిన భక్తులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన ముస్లిం సోదరులు



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఈద్గా మైదానంలో సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు కలుసుకొని ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సౌకర్యాలు కల్పించడంతోపాటు పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణంలోని ముస్లిం సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

## నాటక రంగ కళాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలి...

**ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కళాకారులను సన్మానించిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ లిమిటెడ్ వారి సౌజన్యంతో కూకట్ పల్లి రామాలయం దగ్గర భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు ఆదివారం సాయంత్రం శ్రీకృష్ణరాయబారం పద్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమము యొక్క నిర్వాహకులు తోట సత్యనారాయణ , శ్యామ్, పట్టేల మురళీధర్, కోడిదల శివకుమార్ ముఖ్యఅతిథిగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని ఆహ్వానించి శాలువాతో సత్కరించారు..ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు మరియు నాటికలు పురాతన కళలని వీక్షించుతున్న సమయంలో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని, ఇటువంటి నాటకం, నాటికలు అంటే చాలా ఇష్టమని, ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్సహిస్తానని , అదేవిధంగా కళాకారులను ప్రజలందరు , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకొని ప్రోత్సహించాలని అన్నారు . అనంతరం కళాకారులను శాలువాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినిడి ప్రసాద్ , వాసుదేవరావు ,అడబాల షణ్ముఖ, మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పండుగ...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈమేరకు బక్రీద్ పండగను పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంతోపాటు జాన్కంపేట్, నెహ్రునగర్, కుర్నాపల్లి,ఏఆర్పి క్యాంప్,గ్రామాలలో ముస్లిం సోదరులు ఈదగలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దీంతో మండలంలోని మసీదుల వద్ద ముస్లిం సోదరులు నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్ని నమాజు నిర్వహించారు.అనంతరం ఒకరికొకరు అలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే పలువురు హిందు సోదరులు ముస్లింలకి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా పలువురు మత పెద్దలు ముస్లింలు మాట్లాడుతూ... తమ పవిత్ర గ్రంథమైన ఖురాన్లో మీకు అత్యంత ప్రీతి పాత్ర మైనది నాకు త్యాగం చేయమని ఇబ్రహీం ప్రవక్తను అల్లా కోరుతున్నాడని దీంతో అత్యంత ఇష్టమైన తన కుమారుడు ఇస్మాయిల్ ను బలి ఇచ్చేందుకు ఇబ్రహీం సిద్ధపడి కత్తితో ఇస్మాయిల్ ను ఇబ్రహీం నరకగా అతడికి ఏమి జరగకపోగా అతని స్థానంలో మేక బలి అయి ఉంటుందన్నారు.దీంతో ఆరోజును బక్రీద్ పండుగగా పేరుకొని ముస్లిం సోదరులు పండుగను ఘనంగా నిర్వహిస్తామన్నారు.బలి సంస్మణార్థం మేక లేదా గొర్రెను బలిఇచ్చి ఆ మాంసన్ని మూడు భాగాలు చేసి ఒక బాగాన్ని పేదలకు,రెండవ బాగాన్ని స్నేహితులకు, బంధువులకు,మూడవ బాగాన్ని తాము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# వ్యవస్థలను మార్చే శక్తి జర్నలిస్టులకే సాధ్యం

**జర్నలిస్ట్ లకు అండగా ఐఎన్టియుసి ఫెడరేషన్...**

**జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య, వైద్య సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం..**

**జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు సిగ్గు చేటు..**

**ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్...**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



వ్యవస్థను మార్చే శక్తి కేవలం జర్నలిస్టల కలనికే సాధ్యమని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టిందని ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ అన్నారు. కార్మికుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర మినీ పంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఐఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్ధారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ లకు టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ లు ఘన స్వాగతం పలికారు. శాలవాలతో సన్మానం చేసి మెమరండం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురవి శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాసే ప్రతి అక్షరం లక్షల మంది మెదళ్ళను కదిలిస్తుందని, నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యంతో పాటు ఇంటిస్థలం, గృహాలు కల్పించలేదని ఆరోపించారు. ఐఎన్ టి యుసి ఫెడరేషన్ జర్నలిస్ట్ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య అందించడం కోసం, అలాగే వైద్యం అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, ప్రతి జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించే అక్రిడీటేషన్ అందేవిధంగా కృషి చేసి, స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరి కోసం తమ సయశక్తులా ఐఎన్ టియుసి ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు.
అన్నిరంగాల్లోని కార్మికులు ఐఎన్ టి యు సి సంఘం బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. అందుకు సంఘం అండగా ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఊరకునేదిలేదని కచ్చితంగా జర్నలిస్ట్ పక్షాన నిలబడుతుందని అన్నారు. సమస్యలు వస్తే సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఐఎన్ టి యుసి నూతన కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధం చేశామన్నారు. త్వరలో అన్ని జిల్లా, మండలాల్లో నూతన కమిటీలు నియమిస్తామని అందుకు కార్మికులు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లాయర్ భాస్కర్, టియుడబ్ల్యూజె (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో కన్వీనర్ బేతమల్ల సహాదేవ్, సీరోలు ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్, కురవి ఉపాధ్యక్షులు గండమాల రోషయ్య, ఆమెడ నాగరాజు, నాయకులు కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్‌లో యువతకు ప్రత్యేక స్థానం, తగిన ప్రోత్సాహం

**కాంగ్రెస్ నేత శేరీ సతీష్ రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుది..**

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతను**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే యువతకు పార్టీ ప్రత్యేక స్థానం తగిన గుర్తింపు ఇస్తుందని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సహకారంతో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కండి శ్రావణ్ తో చర్చించి నియోజకవర్గం స్థాయి మరియూ డివిజన్ నూతన కమిటీని వేశారు. కూకట్పల్లి నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శులుగా జేరిపటి రాజు,ఎండీ రావుఫ్, యువజన కార్యదర్శిగా వినయ్ గౌడ్ , యువజన సహాయ కార్యదర్శి గా హరి, ఫతేనగర్ డివిజన్ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ లను నూతనంగా నియమించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్ట పడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ లో యువతకు మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యువతను కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుదని నియోజకవర్గంలో ఇంకా ఎవరైతే ఉన్నారో వారికి కూడా రాబోయే రోజులలో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ, మైఖేల్, ఫణీంద్ర, మహిళ నాయకురాలు రజిత, జోజమ్మ, కుమ్ము బాబు, లోగి రాజు, బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన, సోనూ, రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (18-06-24)F_times of varha main (13-2).qxd 6/18/2024 6:41 AM Page 4





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
18-06-2023



# బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల్ని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లీ,తండ్రులు...

**మా పిల్లల్ని మీ బడికి పంపుతాం సరే...**

**మరి మీ పిల్లల్ని ఏ బడికి పంపుతారు సారు...?**

**ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్....**



టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక హక్కుగా అందించాలి ప్రతి ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలనూ ప్రభుత్వ బడులోనే చేర్పించాలి ఈ విషయంపైన జిల్లా కలెక్టర్ చొరవ చూపించాలని మార్పు మన జిల్లా నుంచే మొదలు కావాలి అన్ని ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసరం ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నపుడు విద్యార్థుల తల్లీ,తండ్రులు మా పిల్లల్ని మీ ప్రభుత్వ బడులో చేర్పిస్తాం మరి మీ పిల్లల్ని ఏ బడిలో చేర్పిస్తారు అన్ని ప్రశ్నిస్తున్నరాని ఆయన అన్నారు. మీ పిల్లల్ని ఏమో ప్రైవెట్ స్కూల్ కార్పొరేట్ స్కూలల్లో చేర్పించండి మా పిల్లల్ని ఏమో ప్రభుత్వ బడులో చేర్పించాల అన్ని విద్యార్థుల తల్లీ,తండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మాటలు వినలేక చాలా గ్రామల్లో ఉపాధ్యాయులు తూ తూ మంత్రాంగ బడిబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో నెలకు 60 వేల రూపాయలు పైచిలుకు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు కేవలం 10 వేల రూపాయల జీతానికి పనిచేసే ప్రైవెట్ పాఠశాలలో ఉపాధ్యాయుల దెగ్గరకి వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు బాగానే చదువుతున్నారా అన్ని అడగడం చాలా ఆచార్యకారంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితితులు మారాలి అంటే గ్రామస్థాయి నుంచి ఉండే ఉపాధ్యాయుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగువేసి వారి వారి గ్రామల్లో ఉండే ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరచుకొని ప్రతి ఒక్క విద్యార్థిని ఆయా ఆయా గ్రామలల్లో ఉండే బడిలోనే చేర్పించే విదంగా చొరవ చూపించాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన విద్యా నిరుపేద అనగారిన విద్యార్థులకు అందాలంటే కింది స్థాయి నాయకుల నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరు తమ విధిగా భావించి వారి పిల్లల్ని ప్రభుత్వ బడులోనే చేర్పించాలని ఆయన అన్నారు.

# హార్ట్ ఎటాక్ లను సరైన సమయంలో గుర్తిస్తే మరణాలను నివారించవచ్చు

**ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సదానంద రెడ్డి**

**మెడికవర్ హాస్పిటల్స్ లో 10వేలకు పైగా గుండె శస్త్రచికిత్సలు**

**విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణం**

**హాస్పిటల్ ఇన్చార్జ్, సెంటర్ హెడ్ స్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె ప్రక్రియలు, గుండె శస్త్రచికిత్సలు10వేలకు పైగా విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణమని ఆసుపత్రి ఇంచార్జి స్వామి అన్నారు. సోమవారం ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె వైద్య నిపుణులు సదానంద రెడ్డి, సందీప్ రావు, సంజయ్ కుమార్, అవీన్ సనర్, వను లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సదానంద రెడ్డి మాట్లాడుతూ మారుతున్నా జీవనశైలితో ఇప్పుడు వృద్ధులతో పాటు యువత కూడా గుండె సమస్యలతో బాధపడుతున్నారన్నారు. చాలా చిన్న వయసులోనే గుండెపోటుతో చనిపోయే వారు ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్నారన్నారు. ఇలాంటి హార్ట్ అటాక్ లను సరిగ్గా గుర్తిస్తే వీలైనంత త్వరగా వైద్యసహాయం అందేలా జాగ్రత్త పడవచ్చున్నారు. తద్వారా మరణాలనూ నివారించవచ్చని సూచించారు. కుటుంబ చరిత్రలో గుండె జబ్బులుండటమూ గుండెపోటుకు దారితీసే అంశమేనని, దాదాపు 25 శాతంమందిలో ఈ ఫ్యామిలీ హిస్టరీయే గుండెపోటుకు ఓ కారణం అవుతుందన్నారు. అంతేకాకుండా ఆహారాల్లో ఎక్కువగా వాడుతున్న ఉప్పు, కొవ్వు పదార్థాలు (ట్రాన్స్ ఫ్యాట్స్)... రక్తనాళాల్లో కొవ్వులు చేరేలా, సన్నబడేలా చేస్తున్నాయన్నారు. యువతలో శారీరక శ్రమ / వ్యాయామం లేకపోవడమూ ఓ ప్రధాన ముప్పేనని ఆయన గుర్తు చేశారు. వ్యాయామం చేసేవారు కూడా కొవ్వు కరిగేలా చేసుకోవడం కంటే కండరాల నిర్మాణం, మంచి ఆకృతిపైనే ఆసక్తి చూపుతున్నారు కానీ వాకింగ్, జాగింగ్ వంటి ఏరోబిక్కు ప్రాధాన్యమివ్వడం లేదన్నారు. వ్యాయామం విషయంలో శరీరానికి తీవ్రమైన శ్రమ కలిగేలా చేయడం కంటే శ్రమలేని వ్యాయామాలే మంచివన్న కీలక అంశాన్నీ విస్మరిస్తున్నారన్నారు. యువతలో ఎక్కువ చాలా ఎక్కువ గంటల పాటు, అందులో రాత్రుళ్లు నిద్రలేకుండా పనిచేసే వృత్తుల్లో ఉండటం బాగా పెరిగిందన్నారు. దాంతోపాటు తీవ్రమైన శారీరక/మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం కూడా ఇవన్నీ గుండెపోటుకు దారితీసే అంశాలేనని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఇంచార్జ్ స్వామి మాట్లాడుతూ గుండె జబ్బుతో బాధపడే ఎంతో మంది మెడికవర్ హాస్పటల్ నిజామాబాద్ లో చికిత్స తీసుకుని తిరిగి పూర్తి ఆరోగ్య వంతులుగా మారడం గొప్ప విషయమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా గర్వకారణమని, ఈ సందర్భంగా మెడికవర్ నిజామాబాద్ కార్డియాలజీ, గుండె శస్త్రచికిత్స వైద్య నిపుణులను కొనియాడారు. గుండె సమస్యలను ఖచ్చితత్వంతో గుర్తించడం, వ్యాధి ఏ స్థాయిలో ఉందో తెలిపే గుండె పరీక్షలు, అత్యాధునిక సదుపాయాలు, అనుభజ్ఞులైన డాక్టర్స్ తో గుండె శస్త్రచికిత్సలను నిజామాబాద్ లో నిర్వహిస్తున్న ఏకైక హాస్పిటల్స్ మెడికవర్ హాస్పిటల్స్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పటల్ డీఎంఎస్ డాక్టర్ యజ్ఞ మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ హెూం గార్డులకు వెంటనే జీతాలు చెల్లించాలి

టైమ్స్ఆఫ్ వార్త–బ్యూరో:

అగ్నిమాపకశాఖలోని ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డులకి జీతాలు రాకపోవడంతో, వారు రూమ్ కిరాయిలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలకి స్కూల్ ఓపెన్ కావడంతో పిళ్ళలకు యూనిఫాం, బుక్స్ కొనలేక ఇబ్బందులు పడుతున్నారు. ఐనా అధికారులు మాత్రం స్పందించటం లేదు. వారు అధికారులను అడగగా బడ్జెట్ లేదు అని అంటున్నారని హెూంగార్డులు వాపోతున్నారు. సర్ 16వ తేదీ వచ్చిన కూడా మాకు జీతాలు రాలేదు అని అడగగా ఒక్కనెల జీతం రాకుంటే ఏమౌతుంది అని అనుట్నారని, హెూమ్ గార్డ్స్ వాపోతున్నారు. అందరికీ వచ్చినట్లు మాకు 1వ తేదిన జీతాలు వచ్చే విధంగా చేయాలని అధికారులను వేడుకున్నారు.




# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



న్యూఢీల్లీ శాస్త్రిభవాన్ లో బొగ్గు, గనుల శాఖ కార్యాలయంలో తెలంగాణ నుండి నూతనంగా బొగ్గుగనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గంగాపురం కిషన్ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిబద్దతో పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తే పార్టీ గుర్తిస్తుందనడానికి కిషన్ రెడ్డి నిదర్శనం అని, గతంలో కేంద్ర హెూం సహాయమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా, రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, మోదీ 3.0 లో తెలంగాణ నుంచి ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు మోదీకి, పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా ప్రతేక ధన్యవాదములు తెలిపారు.

# ఎపి ఉద్యోగులపై నిర్ణయం తీసుకోలేదు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

తెలంగాణ, ఎపి ఉద్యోగుల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు ఏమీ తీసుకోలేదని, రా ష్ట్రం ఏర్పడిన ఏడాది రెండేళ్లలోనే ఉద్యోగుల పంపిణీ ప్రక్రియ దాదాపుగా కొలిక్కి వచ్చింద ని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంది. తెలంగాణకు ఎపి ఉ ద్యోగులు రావడానికి దరఖాస్తు పెట్టుకున్నారని ఉద్యోగులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం దీని పై క్లారిటీ ఇచ్చింది. ఎపి నుంచి ఉద్యోగులు తెలంగాణకు వస్తున్నట్లు జరుగుతున్న తప్పు డు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రభుత్వం ఉద్యోగ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఉ ద్యోగుల విభజన సమయంలో ఆప్షన్లు, పోస్టు ల లభ్యత ఆధారంగా తెలంగాణ స్థానికత ఉ న్న ఉద్యోగులు కొందరు ఎపికి, ఎపి స్థానికత ఉన్న ఉద్యోగులు కొందరు తెలంగాణకు బది లీ అయ్యారని తెలిపింది. వైద్య అవసరాలు, భార్యభర్తలు ఉద్యోగాల్లో ఉ ఒడటం, పిల్లల చ దువులు, సొంత ఇల్లు ఉన్నాయన్న కారణాల తో కొందరు ఉద్యోగులు ఈ పంపిణీ జరిగిన తీరుతో ఇబ్బందులు పడ్డారని, మానవీయ కోణంలో తమ బాధను అర్థం చేసుకోవాలని పలుమార్లు ప్రభుత్వాన్ని వారు అభ్యర్థించారని ప్రభుత్వం పేర్కొంది.

**ఎపి నుంచి తెలంగాణకు రావడానికి 1,808 మంది ఆప్షన్‌లు**

అదే సమయంలో ఎపికి వెళ్లేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరుతూ తెలంగాణకు పంపిణీ అయిన 1,369 మంది ఉద్యోగులు తమతంట తాముగా సమ్మతి తెలిపారని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న 1,369 మంది శాశ్వతంగా ఎపికి వెళ్లేందుకు సమ్మతిస్తూ తమను ఎపికి పంపించాలని అప్పటి ప్రభుత్వానికి అభ్యర్థనను అందించారని తెలిపింది. 2021 సెప్టెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం ఆ ఉద్యోగుల వివరాలను సేకరించి వారి అభ్యర్థన మేరకు ఆయా ఉద్యోగులను ఎపికి పంపించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని నో అబ్జక్షన్ తెలియజేస్తూ 2021 సెప్టెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

# తైక్వాండో క్రీడాకారులకు కలర్ బెల్టుల ప్రధానం

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ నగరంలోని గంగస్థాన్ ఫేస్ – 2 లో గల రామకృష్ణ మఠంలో తైక్వాండో కలర్ బెల్ట్స్ ప్రమోషన్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్ర మం జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి, జేసీఐ జిల్లా అధ్యక్షులు కె. మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తైక్వాండో జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ రావు, జేసీఐ జోన్ ఆఫీసర్ నయన్, గంగ నర్సయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా తైక్వాండో క్రీడాకారుల విన్యాసాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం అతిథులు మాట్లాడుతూ నేటి రోజుల్లో ఆత్మ రక్షణకు తైక్వాండో క్రీడ ఎంతో అవసరమని అన్నారు. తైక్వాండో క్రీడతో శారీరక దారుద్య%శీ% కలుగుతుందన్నారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో క్రీడాకారులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ.. బండి రమేష్

**ముస్లిం సోదర సోదరిమణులందరికీ**

**బక్రీద్ పండుగ శుభాకాంక్షలు... బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

హిందూ ముస్లిం పండగ ఏదైనా భారతదేశంలో మతసామరస్యానికి గొప్ప ప్రతీకలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని , ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు మూసాపేట్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మోయిజ్ ఏర్పాటుచేసిన విందుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మోహన్ రెడ్డి, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, ఫణి కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల త్యాగనిరతికి ధర్మ నిబద్ధతకు ప్రతీక బక్రీద్ పర్వదినం అన్నారు...

# విద్యుత్ ప్రజావాణికి 21 సమస్యల దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మొదటిసారిగా ఈ సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 21 సమస్యల దరఖాస్తులు అందాయి. ఉదయం సెక్షన్ సబ్ డివిజన్ డివిజన్ కార్యాలయాల్లో, సాయంత్రం జిల్లా ఎస్ సి నిజామాబాద్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్లో 2, డిచ్పల్లిలో 5, ఆర్మూర్ లో 5, బోధన్ లో 9 సమస్యల కోసం దరఖాస్తులు అందజేశారు. ఈ దరఖాస్తులన్నీ కూడా పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని ఎస్ ఈ ఆర్ రవీందర్ తెలిపారు. ఎస్ ఈ ఆఫీస్ నిజామాబాద్ లో ఆర్ రవీందర్ ఎస్ ఈ ఆపరేషన్ నిజాంబాద్, డీ ఈ టెక్నికల్ వెంకటరమణ, ఎస్ ఏ ఓ ఎం రాజశేఖర్, ఏడి కమర్షియల్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

**పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మేగా ర్యాలీ**

టైమ్స్ఆఫ్ వార్త–ఖమ్మం:




నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని, వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, పాదం యోగా నిపుణులు సంధ్యా తెలిపారు. సోమవారం పెవిలియన్ గ్రౌండ్ లో 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వాకర్స్ అస్సోసియేషన్, పాదం యోగ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన ఉచిత యోగ శిక్షణా నేపధ్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో నడక సాదకులు, కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి మేగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగ దినోత్సవముప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారని తెలిపారు. 2014 సెప్టెంబరు 27న భారతప్రధాని నరేంద్రమోడి ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట కోసం ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారని, భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014లో ఆమోదించబడిందన్నారు. 2015 జూన్ 21న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు అని తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుందని, ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి భారత ప్రధానికి సూచన చేసిందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం 2015 జూన్ 21న నిర్వహించిందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్రమోడీ న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో నిర్వహించారు. ఆ వేడుకలకు చాలా దేశాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మందియోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పారని కొనియాడారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం భారతదేశంలోని, ప్రపంచంలోని నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాదం యోగ నిపుణులు శోభాదేవి, మమత, అర్వపల్లి నిరంజన్, దామోదర్ రెడ్డి, నర్సింహారావు, రామనాదం, వెంకట్ బాబు, శౌంటీ వెంకట్, అంబాళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, రమేష్, మంగ, పద్మ, తోటపల్లి కాశ్వీ, తెలంగాణ పోలీస్ ట్రైనర్ యం.బాబు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
18-06-2023



## ఎడపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ప్రజావాణి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ లో సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏడిఈ బెనర్జి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఏడిఈ బెనర్జి విద్యుత్ వినియోగదారుల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ... ఎడపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి ,బోధన్ రూరల్ మండలాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ లలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంబించినట్టు ఆయన తెలిపారు. ప్రతీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం ఒంటటి గంట వరకు వినియోగదారుల నుండి పిర్యాదులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. సాధ్యమైనంత వరకు వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈ రవిచంద్ర, లైన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రావు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

**రంజాన్ తర్వాత అంత ప్రాముఖ్యం ఉన్న పండుగ ఈదుల్ జుహా (బక్రీద్)**

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో బక్రీద్ ఒకటి.దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగానికి ప్రతీకగా ఈ పండగను జరుపు కుంటారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో సోమవారం జాజిరెడ్డిగూడెం వాస్తవ్యులు,సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి మూడు లక్షల రూపాయలు సొంత ఖర్చులతో నిర్మాణం చేసిన పీర్ల కొట్టంను ఎమెల్యే మందుల సామెల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా గ్రామస్థులు, పార్టీ నాయకులు డప్పు చప్పులతో ర్యాలీగా వెళ్లి వారికి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్బంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.ఎమెల్యే జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం, నియోజక వర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్,ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య,గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు గుడిపల్లి సోమిరెడ్డి,ఇందుర్తి వెంకటరెడ్డి,నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,తాటిపాముల జలంధర్,ఎల్లంల కొమురెల్లి,కుంభం మధు,మాదగాని విక్రమ్,కోటమర్తి శ్రీకాంత్,నిమ్మల కుమార్, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్న ముస్లిం సోదరులు

**ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపిన వివిధ రాజకీయ నాయకులు**

**చిన్నారులకు ఈద్ ముబారక్ చెప్పిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ కుమార్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగ ప్రార్థనల మంత్రం ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపు కొన్నారు. రంజాన్ పండుగ అనంతరం 70 రోజులకు నిర్వహించుకునే బక్రీద్ పండుగని భవనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు రాగ విద్వేషాలకు వదిలేసి మానవ త్వాన్ని వ్యాప్తి చేయాలనేదే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. యాదాద్రి రాచకొండ పోలీసులు పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. త్యాగాలకు ప్రతి కానీ వీధి రాజకీయ పార్టీల నేతలు తెలిపారు పరస్పరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## క్రేబుల్ బ్రిడ్జిపై యువతి ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేబుల్ బ్రిడ్జిపై నుంచి దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించిన ఓ మహిళను మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు కాపాడారు. పోలీసుల కథనం ప్రకారం%౦% ఓ మహిళ(25) కేబుల్ బ్రిడ్జిపై అనుమానస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు అనుమానం వచ్చి అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే మహిళ నిద్రమత్తు ట్యాబ్లెట్లు వేసుకుంది. దుర్గం చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు కేబుల్ బ్రిడ్జిపైకి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మహిళను వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మహిళకు సంబంధించిన వారు నగరంలో ఎవరైనా ఉన్నారా అనే కోణంలో మాదాపూర్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## ఆరునెలలైనా..ఉద్యోగాలేవి?

(మొదటి పేజీ తరువాయి)..




ఆశావర్కర్లు వైద్యవిధాన పరిషత్ వద్ద ధర్నా ఎందుకు చేస్తారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు సహా... ఎన్‌హెచ్ఎం కింద పని చేసే 17వేల మందికి వెంటనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో పని చేసే కార్మికులకు 5 నెలలుగా వేతనాలు రావడంలేదన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది జీతాల కోసం రోడ్డెక్కుతున్నారని గుర్తు చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులపై కేసీఆర్ బొమ్మ ఉందని, గత ప్రభుత్వ హయాంలో మంజూరైన చెక్కులను సైతం ఇవ్వకుండా పేదప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. లక్షన్నర మంది చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారని, వారిని ఆదుకోవాలని కోరారు.

**వారికి లీగల్ నోటీసులు పంపిస్తా**

తాను పార్టీ మారబోతున్నట్లుగా జరుగుతున్న ప్రచారంపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వ్యూస్ పెంచుకోవడం కోసం కొందరు వ్యక్తులు, రేటింగ్‌ల కోసం కొన్ని టీవీ ఛానళ్లు తనపై బురద చల్లేయత్నం చేస్తున్నాయన్నారు. వాళ్ల స్వలాభం కోసం తనను, బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లో దిగజార్చే యత్నం చేస్తే ఊరుకోనని.. లీగల్ నోటీసులు ఇచ్చి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది కాంగ్రెస్సే, ఇచ్చేదీ కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)..



గుద్దేటి రమేష్, టెంజూ పట్టణ అధ్యక్షులు యలమందల జగదీష్, జిల్లా నాయకులు కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కి గోపి, టీఎస్ చక్రవర్తి, వెంకటకృష్ణ, తోట గణేష్, సంతోష్, పిన్ని సత్యనారాయణ, ఈశ్వరి, వెంకటరెడ్డి, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాల రావు తదితరులు పాల్గొన్నారు. వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపిగా షేక్ సలీమా నియమితులయ్యారు. నాన్ కేడర్ ఎస్పిగా ఉన్న ఎంఎ బారిని డిజిపి ఆఫీసులో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణ సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్ గణపత్‌రావు నియమితులయ్యారు. తెలంగాణ యాంటీ నార్కొటిక్ బ్యూరో, హైదరాబాద్ ఎస్పిగా పి.సాయి చైతన్య నియమితులయ్యారు. హైదరాబాద్ సిటీ నార్త్‌జోన్ డిసిపిగా సాధనా రష్మీ పెరుమాల్ నియమితులయ్యారు.

## భారీగా ఐపిఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)..

నిజామాబాద్ డిచ్‌పల్లి 7వ బెటాలియన్ కమాండెంట్‌గా రోహిణి ప్రియదర్శిని నియమితులయ్యారు. బి.రాంప్రకాష్‌ను డిజిపి ఆఫీసులో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. వరంగల్, జనగామ వెస్ట్‌జోన్ డిసిపిగా బి.రాజా మహేంద్ర నాయక్ నియమితులయ్యారు. పి.సీతారామ్‌ను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. రామగుండం మంచిర్యాల డిసిపిగా ఎ.భాస్కర్ నియమితులయ్యారు.

## స్వర్ణగిరి దేవాలయంలో ప్రత్యక్షంగా కొలువై ఉన్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి

**ప్రత్యేకమైనటువంటి పరిస్థితులలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక స్వర్గధామాన్ని నిర్మించడం జరిగింది.**

**స్వామివారి దేవాలయాన్ని వంద రోజుల్లో ఆరు రాష్ట్రాలకు చెందిన 50 లక్షల భక్తులు దర్శించడం ప్రత్యేకం.**

**ప్రతినిత్యం 16 కళ్ళలున్నా వెంకటేశ్వర స్వామి వారికి 16 రకాల సేవలేను అందించు తున్నాం**

**మానేపల్లి కొండలపై నిర్మించిన అద్భుతమైన వెంకటేశ్వర స్వామి దేవాలయం సమాజానికి అంకితం**

**శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




మానేపల్లి కొండలపై నిర్మించిన స్వర్ణగిరి దేవాలయంలో కలియుగ దైవమైన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యక్షంగా కొలువై ఉ న్నాడన్న దానికి ప్రతి ఆలయ ప్రతిష్టాపన జరిగిన వంద రోజుల్లో ఆరు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 లక్షలు మంది భక్తులు దర్శించుకోవడం నిదర్శనమని స్వర్ణ గిరి ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపి కృష్ణా, ప్రధాన అర్చకులు శర్మ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మానేపల్లి కొండలపై వ్యాపార కుటుంబీకులైన మానేపల్లి సోదరులు అద్భుతంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి చేతుల మీదుగా స్వామివారి ప్రాణ ప్రతిష్ట చేసి ప్రారంభించి వందరోజులు అయిన సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. స్వర్ణ గిరి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యక్షంగా కొలువై ఉండడానికి నిదర్శనం ఆలయాన్ని ప్రారంభించిన మొదటి రోజు నుండి ఈరోజు వరకు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సుమారు 50 లక్షల మంది భక్తులు సందర్శించడం నిదర్శనమని వారన్నారు. స్వామివారికి ప్రతినిత్యం షోడశ కళానిధికి,షోడశ ఉపచార సేవలలో భాగంగా ప్రతి ఉదయాన్నే 5 గంటలకు సుప్రభాత సేవ, సహస్రనామార్చన తోమలసేవ తో పాటు అష్టదళ పాద పద్మార్చన, ఉపావణ సేవ,అలాగే ప్రతినిత్యం స్వర్ణ గిరి క్షేత్రంలో స్వామివారికి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించుకుంటామని వారు తెలిపారు. అదేవిధంగా నిత్యం సుదర్శన పుష్పార్చణ సాయంత్ర తిరువీధి ఉత్సాహం, అట్లాగే సహస్ర దీపాలంకరణ సేవ తోపాటు స్వామివారికి ప్రతి పౌర్ణమి నాడు గరుడసేవ తో పాటు ఏకాంత సేవలు,రథోత్సవ సేవలను నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. 16 కళ్ళలున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి 16 సేవలను స్వర్ణ గిరి క్షేత్రంలో విశేషంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతున్న స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సందర్శించే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు పటిష్టమైన ప్రణాళికలను రూపొందించామని వారన్నారు. అపూర్వమైన భక్తుల స్పందన చూసి తామందరం ఆశ్చర్యానికి లోనవడమేగాక మాపై ఎంతో గురుతర బాధ్యతను పెంచారని వివరించారు. మీడియా సమాజంలో అనుసంధాన కర్తగా వ్యవహరిస్తుందని తాము అభిప్రాయ పడుతున్నామని అందుకుగాను కలియుగ దైవం మన భువనగిరి స్వర్ణగిరి లో కొలువై ఉన్నందున భక్తులకు కల్పించాల్సిన మెరుగైన సేవలందించేందుకు సూచనలు ఇవ్వాల్సిందిగా వారు కోరారు. వర్షాకాలంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా షెడ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.